## క్లుప్తంగా

### అధికారంలోకి వస్తే రైతు కూలీలకు 'రైతుబంధు'



బాన్సువాడ: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూమిలేని రైతుకూలీలతో పాటు కౌలు రైతులకు రైతుబంధు సాయం అందిస్తామని పీసీసీ కార్యవర్గ సభ్యుడు కాసుల బాలరాజు వెల్లడించారు. ఆదివారం ఆయన పట్టణంలోని భేతాళస్వామి కాలనీలో ఇంటింట వెళ్లి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాసాని శేఖర్‌రెడ్డి, గొల్ల వెంకన్న, దాసరి శ్రీనివాస్, పాల్కం హన్మాండ్లు,రెంజర్ల సాయిలు, నార్ల రఘు,గంగాధర్, మన్నాన్, సంతోష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సలీం, షోయబ్, మాసాని కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదు



భిక్కనూరు: సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేయడం తప్ప పేదలకు ఒరిగిందేమీ లేదని ప్రజా సంఘాల పోరటాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్. వీరయ్య అన్నారు. జంగంపల్లి గ్రామానికి శనివారం అర్ధరాత్రి ప్రజాసంఘాల పాదయాత్ర చేరుకుంది. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకురాలు మల్లు లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు, నాయకులు చంద్రశేఖర్, వెంకట్‌గౌడ్, అరుణ్, రాజనర్సు, ప్రవీన్, బాలమణి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ హయాంలో అంతా దగా



లింగంపేట: సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో అంతా దగా చేశాడని తెలంగాణ జన సమితి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి నిజ్జన రమేశ్ ఆరోపించారు. ఆదివారం స్థానిక టీజేఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మిస్తానని, సొంత స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మించుకుంటే రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. పోడు భూముల సమస్యకు ఎలాంటి పరిష్కారం చూపలేదన్నారు. గ్రామాల్లో బెల్టు షాపుల వల్ల యువత ఆగం అవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పూల్‌సింగ్, మండల ఉపాధ్యక్షుడు తిర్మలేష్, కార్యదర్శి రవి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### సమస్య పరిష్కరించే వరకు ఆందోళన



భిక్కనూరు: ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి విడుదలవుతున్న వ్యర్థాల నుంచి కాపాడాలని కాచాపూర్‌లో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం నాటికి 62వ రోజుకు చేరుకున్నాయి. పరిశ్రమ యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు కమిటీని ఏర్పాటు చేయించి నివేదిక ఆధారంగా నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని పేర్కొన్నారు.

### పోటీ పరీక్షల మెటీరియల్

రుద్రూర్: మండల కేంద్రంలోని ప్రేరణ స్టడీ సెంటర్‌కు శుక్రవారం స్వచ్ఛంద సంస్థ గైస్ ఫర్ గుడ్ డీడ్స్ ఆధ్వర్యంలో రూ.10 వేల విలువ చేసే మెటీరియల్‌ను ఆదివారం సంస్థ డైరెక్టర్ కాడే శంకర్ అందజేశారు. నిరుద్యోగులు, యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గతంలో నిరుద్యోగుల కోసం ఎంసెట్, బీఈడీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. తెలంగాణ గ్రూప్ వన్ అధికారుల సంఘం అధ్యక్షుడు మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్, ఇందూర్ విద్యా సంస్థల అధినేత కొడాలి కిశోర్ బాబు, పలువురు దాతలు స్టడీ సెంటర్‌కు అవసరమగు పుస్తకాలతో పాటు నిర్వహణకు సహకారాన్ని అందిస్తున్నారు. స్టడీ సెంటర్ నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక యూత్ సభ్యులు పత్తి నవీన్, అడ్డు రవి, బద్దు పవన్, అడ్డు నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు పడితే బడి బంద్!

- శిథిలావస్థకు చేరిన విఠల్‌వాడి పాఠశాలభవనం
- గతేడాది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం నిల్
- పెచ్చులూడుతున్నా పట్టించుకోని అధికారులు



శిథిలావస్థకు చేరిన విఠల్‌వాడి గ్రామ ప్రాథమిక పాఠశాల భవనం



పెచ్చులూడిన విఠల్‌వాడి గ్రామ పాఠశాల పైకప్పు

పెద్దకొడప్‌గల్: వర్షం పడితే విఠల్‌వాడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు సెలవు ఇవ్వాల్సిందే. పాఠశాల పైకప్పు నుంచి పెచ్చులూడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇంత దారుణ పరిస్థితి ఉన్నా మన ఊరు మన బడి పథకం కింద ఈ పాఠశాలను చేర్చక పోవడం శోచనీయం. అంతే కాకుండా మండలంలోని కాస్లాబాద్, బేగంపూర్, చిన్నదేవిసింగ్ తండా, ఖాటేపల్లి తండా, పోచారం తండా, చిన్నతక్కడ్‌పల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలైన నీటి వసతి, బాత్ రూమ్‌లు కూడా లేవు. ఆయా పాఠశాలలకు ప్రహరీ లేక పోవడంతో పశువులకు నిలయాలుగా మారాయి. మండలంలో మొత్తం 28 పాఠశాలలు ఉండగా అందులో మూడు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఒకటి గురుకుల పాఠశాల, 24 ప్రథమిక పాఠశాలలు ఉన్నాయి. మన ఊరు మన బడి కింద 12 పాఠశాలలు ఎంపిక చేసినా పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న విఠల్‌వాడి పాఠశాలను ఆ పథకం కింద ఎంపిక చేయకపోవడంతో విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ 44 మంది విద్యార్థులకు గాను మూడు గదులు ఉన్నాయి. వీటిలో ఒక గది గ్రామ పంచాయతీ సిబ్బంది వాడు కుంటుండగా మిగిలిన మరో రెండు గదుల్లోని పైకప్పు నుంచి పెచ్చులూడుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనం కూలిపోయే ప్రమాదం ఉందని విఠల్‌వాడి గ్రామనికి చెందిన భగత్‌సింగ్ యూత్ సభ్యులు గత ఏడాది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించిన దాఖలాలు లేవు.

### ఎప్పుడు కూలిపోతుందో..



పాఠశాల భవనం ఎప్పుడు కూలి పోతుందోనని భయంగా ఉంది. శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షాకాలం మరింత ప్రమాదం. అధికారులు సమస్యను గుర్తించి పరిష్కరించాలి.

–రాథోడ్ శ్రీనివాస్, విఠల్‌వాడి గ్రామం

### పాఠశాలకు పంపాలంటే భయం



పిల్లలను పాఠశాలకు పంపాలంటేనే భయంగా ఉంది. పైకప్పు నుంచి పెచ్చులూడుతున్నాయి. ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందో భయంగా ఉంది. మన ఊరు మన బాడి కింద నూతన పాఠశాల భవనం నిర్మించాలి.

–జాదవ్ సంతోష్, విఠల్‌వాడి గ్రామం

# మీసేవ కేంద్రాల్లో స్టేషనరీ కొరత

- నిలిచిపోయిన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ



బిచ్కుంద: మీ సేవ కేంద్రాల్లో స్టేషనరీ కొరత ఏర్పడింది. దీంతో కుల, ఆదాయ ఇతర సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేపర్ల కొరత ఏర్పడటంతో మీ సేవ కేంద్రాల నిర్వాహకులు సర్టిఫికెట్ల ప్రింట్ ఆపివేశారు. మొన్నటి వరకు కుల వృత్తుదారులకు కుల, ఆదాయ సర్టిఫికెట్ల జారీ చేయడంతో స్టేషనరి మొత్తం అయిపోందని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు వివిధ స్కూళ్లు, కళాశాలల్లో చేరేందుకు పలువురు కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకొని వాటి కోసం ఎదురు చూస్తున్నా స్టేషనరి కొరత కారణంగా సకాలంలో అందడం లేదు. స్టేషనరి కోసం ఆర్డర్ పెట్టినా హైదరాబాద్‌లోని ఏజెన్సీ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన లేదని మీసేవ నిర్వాహకులు చెబుతున్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

తాడ్వాయి: సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని దేవాయిపల్లి గ్రామంలో శనివారం రాత్రి కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్కీడ్రా, బ్యాంకు అధికారుల పేరిట ఫోన్ చేసి క్రెడిట్, డెబిట్ కార్డుల పాస్‌వర్డ్ తదితర వివరాలు తెలుసుకొని మోసం చేసే అవకాశం ఉందని అలాంటివి నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాస్, తాడ్వాయి, గాంధారి, సదాశివనగర్ ఎస్సైలు ఆంజనేయులు, సుధాకర్, రాజేష్, సర్పంచ్ పైడి రాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారం గ్రామంలో పోలీసులు ఆదివారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరికీ చెప్పొద్దని సూచించారు. పోలీసు సిబ్బంది శ్రీచంద్, రఘు, నాగయ్య పాల్గొన్నారు.

### నిధులు మంజూరైనా సమాచారం ఇవ్వరా?



మద్నూర్: ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 2కోట్ల ఎస్‌డీఎఫ్ నిధుల విషయమై తమకు సమాచారం ఇవ్వకుండా కొందరు బీఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దీన్ దయాల్, మండల వైస్ ఎంపీపీ జైపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన డోంగ్లీలో వారు మాట్లాడుతూ కొందరి ఎంపీటీసీలకు మాత్రమే నిధులు కేటాయించారని ఆరోపించారు. ఎమ్మెల్యే హన్మంత్‌సింధే కలుగజేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

### ఇందిరాగాంధీ అరాచకం వల్లే ఎమర్జెన్సీ

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరాగాంధీ అరాచకంగా వల్లనే 1975 జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల భరత్ అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25న బీజేపీ దేశ వ్యాప్తంగా ఎమర్జెన్సీ వ్యతిరేక దినం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విపుల్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### శాకంబరి మాతగా పోచమ్మ తల్లి దర్శనం



నిజాంసాగర్: ఆషాడ మాసం మొదటి ఆదివారం సందర్భంగా మండల కేంద్రంలో ముత్యాల పోచమ్మ తల్లిని మహిళలు కూరగాయలతో ముస్తాబు చేశారు. శాకాంబరి మాతగా అమ్మవారిని అలకరించి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు**



దోమకొండ: మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో ఆదివారం వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో పోశమ్మలకు బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్పల్లి స్వరూప, ఎంపీటీసీ ఆసాని జ్యోతి పాల్గొన్నారు.

**నర్వ గ్రామంలో..**



నిజాంసాగర్: మండలంలోని నర్వ గ్రామంలో

### నియామకం



బాలు

కామారెడ్డి అర్బన్: తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కామారెడ్డికి చెందిన డాక్టర్ బాలును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఉత్తర్వులిచ్చారు. జిల్లాలో విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేస్తామని బాలు అన్నారు.

**బ్రహ్మగర్జన సభ జిల్లా కన్వీనర్‌గా..**

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన పాలోజ్వాల శ్రీనివాస్ శర్మను బ్రహ్మగర్జన సభకు జిల్లా కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర కన్వీనర్ జగన్ మోహన్ శర్మ నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు.

## సంక్షిప్తం

**నేటి పాఠశాలల బంద్‌కు సహకరించాలి**

బాన్సువాడ: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం చేపట్టిన విద్యా సంస్థల బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల టీచర్లు, యాజమాన్యాలు సహకరించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్ కోరారు.

**ఆటో కార్మికులకు యూనిఫాం పంపిణీ**

మాచారెడ్డి: ఆటో కార్మికులకు స్థానిక ఇండియన్ అయిల్ పెట్రోల్ బంక్ యజమాని సంతోష్‌కుమార్ ఆదివారం యూనిఫాం పంపిణీ చేశారు. ఆటో కార్మికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

**విరాళాల అందజేత**

పిట్లం: పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయ అభివృద్ధికి బుర్నపూర్ గ్రామానికి చెందిన కిష్టారెడ్డి, గోద్మగాంకు చెందిన నాగిరెడ్డి, పిట్లంకు చెందిన లోక మనోహర్, శశిధర్, కిష్టాపూర్‌కు చెందిన శ్రీను, శంకర్‌పల్లికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి విరాళాన్ని ఆలయ నిర్వహకులు తేజ స్వామికు అందజేశారు.

**బ్రహ్మగర్జన సభను విజయవంతం చేయాలి**

సదాశివనగర్: వచ్చే నెల 5న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బ్రహ్మగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ పాల్వోజుల శ్రీనివాస్ శర్మ కోరారు.

**నేడు గర్గుల్‌లో ప్రభుత్వ విప్ పర్యటన**

కామారెడ్డి రూరల్: గర్గుల్ గ్రామంలో సోమవారం ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, సర్పంచ్ చింతల రవితేజగౌడ్, బాల్‌రాజులు తెలిపారు.


**గురుకుల పాఠశాలలో చేరాలని టీచర్ల ప్రచారం**

బాన్సువాడ రూరల్: ఎల్లారెడ్డిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని అక్కడ పని చేస్తున్న టీచర్లు, సిబ్బంది ఆదివారం బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని కోటగల్లి, బండాగల్లి, ఇస్లాంపుర, పీఎస్ఆర్ డబుల్ బెడ్రూం కాలనీల్లో ప్రచారం చేశారు. జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఇమ్రాన్, టీచర్లు చిటిమిల్ల నవీన్, సాజిద్, మంజూర్, ఖాజ, కలీమ్ తదితరులు ఉన్నారు.

**పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి**

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ హయంలో గిరిజనలకు పంపిణీ చేసిన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కొంత మంది రైతులకే పట్టాలిస్తూ పేద రైతులను మోసం చేస్తోందన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



లింగంపేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

లింగంపేట: ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బీజేపీ నాయకులు ఆదివారం ఇంటింటికి వెళ్లి వివరించారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దత్తురాం, ప్రధాన కార్యదర్శి రాంచందర్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లారం సాయన్న, మండల కోఆర్డినేటర్ వంశీ, పట్టణ అధ్యక్షుడు నవీన్‌కుమార్, అనిల్, నరేష్, ప్రసాద్, నర్సింలు పాల్గొన్నారు.

# కౌశిక్‌రెడ్డిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలి



రాజంపేటలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ముదిరాజ్ సంఘ సభ్యులు



ఎల్లారెడ్డిలో..

సాక్షి, నెట్‌వర్క్: ముదిరాజ్ కులాన్ని కించపరిచే విధంగా దుర్భాషలాడిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాజంపేటలో ముదిరాజ్ సంఘం నాయకులు కౌశిక్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. దోమకొండలో ఆ సంఘం జిల్లా కన్వీనర్ అబ్రబోయిన స్వామి, మండల అధ్యక్షుడు పుట్ట రమేశ్ తదితరుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎల్లారెడ్డిలో ముదిరాజ్ సంఘం నాయకులు విఠల్, బైండ్ల పోచయ్య, ప్యాలాల రాములు, సంతోష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ దిష్టి బొమ్మను దహనం చేశారు. అదేవిధంగా మాచారెడ్డిలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పిట్ల క్రిష్ణంరాజు తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాగిరెడ్డిపేటలో ఎంపీపీ రాజ్‌దాస్ మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డిని పదవి నుంచి తొలగించాలన్నారు.



మాచారెడ్డిలో..



దోమకొండలో ధర్నా..

### రోడ్డుకు మోక్షమెప్పుడో?



గుంతల మయంగా బోర్లం రోడ్డు

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం నుంచి బోర్లం క్యాంపు తండాకు వెళ్లే బీటీరోడ్డుపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుంటున్నాయి. బోర్లం, బోర్లం క్యాంపు తండా, బాన్సువాడ బస్టాండ్ వైపు వెళ్లే గట్టుమీది గ్రామాల ప్రజలు సైతం ఈరోడ్డు ద్వారానే బాన్సువాడ వెళ్తున్నారు. డబుల్ లేన్ల రోడ్డుగా మార్చాలని స్థానికులు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కోరడంతో రూ.70 లక్షలు మంజూరు చేయించినా పనులు మాత్రం ఇంకా ప్రారంభించలేదు.

## ఆధ్యాత్మికం



పెద్దమ్మతల్లి బోనాల పండుగను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోర్గంటి సంగమణి రాములు, సొసైటీ వైస్ చైర్మన్ గొట్టం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**భిక్కనూరులో..**



భిక్కనూరు: ఆషాడమాసం సందర్భంగా భిక్కనూరులో సదరు మున్నురు కాపు సంఘం, పాకనాటి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు సమర్పించారు.

కామారెడ్డి రూరల్: వర్షాలు సకాలంలో వచ్చి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ దేవునిపల్లి గ్రామం రాజరాజేశ్వర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ, నల్లపోచమ్మ తదితర గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో కుమ్మరి అంజయ్య, యాదగిరి, దుద్దెడ స్వామి, శ్రీనివాస్, రమేష్, నారాయణ, కుమ్మరి బాబు తదితరులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపేట మండలంలో..

నాగిరెడ్డిపేట: మండలంలోని చీనూర్, తాండూర్ గ్రామాలలో బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకొని అమ్మవార్లకు బోనాలను సమర్పించి భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు.

**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో..**



కామారెడ్డి టౌన్: ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. వర్షాలు బాగా కురియాలని అమ్మవారిని వేడుకున్నారు.

**బాన్సువాడలో..**



బాన్సువాడ: బాన్సువాడ పట్టణంలో ముత్యాల పోచమ్మ పండుగను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. బంధుమిత్రులతో కలిసి విందు ఏర్పాటు చేసుకున్నారు.

**గ్రామ దేవతల పండుగ**

పిట్లం: మండలంలోని గౌరారంలో గ్రామ దేవతల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులందరూ కలిసి కట్టుగా ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

బాన్సువాడ రూరల్: దళితుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని అంబేడ్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు దేశాయిపేట్ ప్రశాంత్ అన్నారు. ఆదివారం ఆయన బోర్లంక్యాంపు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, దళితులతో కలిసి సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. దళితబంధు రెండో విడత మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం అన్నారు. ఉప సర్పంచ్ సాయిలు, నాయకులు బషవ్వ, సంగీత, శ్రీనివాస్‌రెడ్డి, భీంసింగ్, సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.



బోర్లంక్యాంపులో పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిజాంసాగర్: వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4.80 కోట్లు మంజూరు చేసినందుకు సింగితం గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హన్మంత్ సింధే చిత్రపటాలకు స్థానికులు పాలాభిషేకం చేశారు.

### రోడ్డు పనులకు నిధులు మంజూరు

సదాశివనగర్: మండలంలోని పద్మాజివాడి చౌరస్తా నుంచి బాన్సువాడ వరకు వెళ్లే డబుల్ లైన్ బీటీ రోడ్డు దెబ్బతిని గుంతలుమయంగా మారడంతో ప్రయాణం నరకంగా మారింది. రోడ్డు మరమ్మతుల కోసం రూ.8 కోట్లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు.